

మహాసభలను జయప్రదం చేయండి..

ప్రజాశక్తి-నెల్లూరు

డిసెంబర్ 31 నుంచి జనవరి4వ తేది వరకు విశాఖపట్టణంలో నిర్వహిస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిస్తూ 24వ డివిజన్ ప్రాంతంలో సిపిఎం శ్రేణులు ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు. బుధవారం రూరల్ పరిధిలోని 24 వ డివిజన్ జక్కా వెంకయ్య నగర్ నందు ప్రజలు కార్మికులు వద్ద విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కే రెహనా బేగం మాట్లాడుతూ జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే అఖిలభారత మహాసభలను సందర్భంగా జరిగే బహిరంగ సభ లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో మౌళి,ఎస్ కే షాహినా బేగం, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును విరమించుకోవాలి

వామపక్షాలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని దగదర్తి మండలం, రాచర్లపాడు వద్దనున్న కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో వామపక్ష పార్టీలు విలేకర్ల సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాల్లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు అక్కడి ప్రభుత్వాలు ప్రయత్నించాయని, ఆ ప్రాంత ప్రజలు ఆ పరిశ్రమ స్థాపన వల్ల తాము అనారోగ్యానికి గురవుతామని తీవ్రమైన ఆందోళనలు చేస్తే అక్కడి ప్రభుత్వాలు తమ ఆలోచన విరమించుకున్నాయన్నారు. రాచర్లపాడు ప్రాంతంలో అటువంటి మూడు పరిశ్రమలు స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. గడిచిన 25 ఏళ్ల కిందట రాచర్లపాడు ప్రాంతంలోని కిసాన్ సెజ్ పేరుతో ఇఫ్కో ఎరువుల పరిశ్రమ స్థాపన కోసం 2, 800 ఎకరాల భూమిని కేటాయించిందని, ఆ భూముల్లో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఈ పరిశ్రమల చుట్టు ప్రక్కల ఉన్న ప్రజానీకం క్యాన్సర్, శ్వాసకోశ, చర్మ వ్యాధులు, చిన్నపిల్లలకు, గర్భిణీలకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిశ్రమల నుంచి భారీ స్థాయిలో కాలుష్యం వాతావరణంలో కలిసే ప్రమాదం ఉందన్నారు. నీరు కలుషితం అవుతుందని, వ్యవసాయానికి వినియోగించే నీటిని ఈ పరిశ్రమలకు వాడటం వల్ల రాబోవు రోజుల్లో నీటి కొరత ఎర్పడుతుందన్నారు. చక్కెర పరిశ్రమ నుంచి తయారైన మొలాసిస్ నుంచి తయారు చేసే ఇథనాల్ వరి, మొక్కజోన్న, గోదుమ, బార్లీ నుంచి తయారు చేస్తారన్నారు. ఈ పరిశ్రమ వల్ల రాబోవు రోజుల్లో భారత దేశంలో ఆహార కొరత ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు, మేధావులు సైతం విజ్ఞప్తి చేశారన్నారు. ఇథనాల్ పరిశ్రమ స్థాపన వల్ల నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించకపోగా ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. గద్వాల్,మెదక్ ప్రాంతంలో ఈ పరిశ్రమల వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించిన పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు కుటమి ప్రభుత్వం స్వాగతించడం దారుణమన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. 30న ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తుందని, ఆ కార్యక్రమానికి వామపక్షాలు హాజరై తమ వాదనలు వినిపిస్తాయన్నారు. న్యూ డెమొక్రసీ పార్టీ నాయకులు రాంబాబు మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు వామపక్షపార్టీలు ఎప్పుడు వ్యతిరేకం కాదని, స్థాపించిన పరిశ్రమలు పది మందికి ఉద్యోగం కల్పించే విధంగా, అన్నపెట్టే విధంగా ఉండాలే తప్ప ప్రాణాలు తీసే విధంగా ఉండరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి హని కలిగించే పరిశ్రమలు స్థాపనకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందంటే ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసే ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య,సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, షాన్‌వాజ్, ఓపిడిఆర్ నాయకులు శివశంకర్, నాయకులు ఎం.వి. రమణ, ఎస్కె రషీద్, ఏ.శీనివాసులరెడ్డి, నక్కా రాదయ్య, లీలామోహన్ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామీణ ప్రజల ఉపాధి కల్పించేందుకు 2005లో యుపిఎ తీసుకొచ్చిన ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని(నరేగా(కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓపథకం ప్రకారం నీరుకారస్తుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంజయ్‌కుమార్ విమర్శించారు. బుధవారం నగరంలో కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధీబొమ్మ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కె.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం వి బి జి రామ్ జి బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టడం అన్యాయమన్నారు. పేర్లు మార్చి ప్రజలను ఏమార్చ వద్దన్నారు. విబిజి రామ్ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు.ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, 42వ వార్డు ఇంచార్జ్ ఇర్ఫాన్, మైనార్టీ నాయకులు హనీఫ్, సేవాదళ్ సుజాత, ధనుంజయ్ ఉన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ ,ఇంజినీరింగ్, టిడ్కో, హౌసింగ్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష బుధవారం సమీక్ష నిర్వహించారు పంట కాలువల పునరుద్ధరణపై దిశా నిర్దేశం చేశారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యను సత్వరం పరిష్కరిం చాలని సూచించారు. ఇళ్ళపట్టాల పంపిణీ పై హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ నందన్ , ఆర్‌డిఒ అనూష ,ఇన్‌ఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

మత్తు పదార్థాలకు దూరం

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. నిన్ను నువ్వు నమ్ము... లోకం నిన్ను అనుసరిస్తుంది.. అనే నినాదంతో, విద్యార్థుల ఆత్మహత్యల నివారణ – మత్తు రహిత సమాజం లక్ష్యంగా ఈ కార్యక్రమం పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ,ప్రజారోగ్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో డాక్టర్ ఎస్.కె. ఖాదర్ బాషా మత్తు పదార్థాల ఆరోగ్యహానిని హెచ్చరించారు. డాక్టర్ ఎం.వి. రమణయ్య విద్యార్థుల్లో మానసిక స్థైర్యం పెంపొం దించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. గాదంశెట్టి శేఖర్ బాబు మంచి స్నేహితుల ఎంపికపై ద ష్టి పెట్టాలని సూచించగా, రావూరి రమేష్ బాబు పోషకాహారం, వ్యాయామం ప్రాధాన్యాన్ని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ శివ క్రమశిక్షణతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని గుర్తుచేశారు. పలువురు ప్రతినిధులు, విద్యార్థులు హాజరయ్యారు.

యూరియా సరఫరా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : :రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, కమిటీ సభ్యులు మారుబోయిన రాజా పేర్కొన్నారు. యూరియా కోసం గత వారం నుంచి సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన పోరాటం నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తుఫానులను ఎదుర్కొని పొలం సాగు చేస్తుంటే ప్రభుత్వాలు రైతుకి అండగా నిలవాల్సింది పోయి ఇలా యూరియా లేదు అని చెప్పడం సిగ్గు చేటన్నారు. యూరియా నెపంతో అధికారులు ఈ విధమైన పద్ధతులు పాటించటం సరికాదని వారు సూచించారు. మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బండి శౌరి, కొండయ్య, కందిపాటి రమణమ్మ, ప్రభావతమ్మ, వీరయ్య, మరియు సుమారు 400 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు ప్రభువు జన్మ మానవాళికి శాంతి, ప్రేమను పంచిందన్నారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, శ్రేయస్సు, సుఖసంతోషాలు కలగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సంతోషం నింపాలని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు ఆకాంక్షించారు. క్రిస్మస్‌ను ఉమ్మడి కుటుంబాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన యాదవ్ ఆకాంక్షించారు.

వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

నేటి ఆధునిక, సాంకేతిక యుగంలో వినియోగదారులకు తమ హక్కుల గురించి అవగాహన ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవావారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారుముఖ్యఅతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ వినియోగదారుల దినోత్సవానికి డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం అనే ఇతివత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పెరుగుతున్న డిజిటల్ కొనుగోళ్ల లో విని యోగదారులు మోసపోకుండా ఉండటమే కాకుండా తమ హక్కుల గురించి గుర్తెరగాలన్నారు. డిఎస్ఒ లీలారాణి, జిల్లా వినియోగదారులఫోరం సభ్యులు ప్రశాంతి, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, తూనికలు కొలతలు శాఖ డిప్యూటీ కొంట్రోలర్ ఐజాక్, ఆర్టీవో బషీర్, డిఎంఅండ్హెచ్వో సుజాత, ఎపిసిఒలు సి. లక్ష్మీ నారాయణరెడ్డి, ఐ.పుల్లయ్య, డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమణారెడ్డి పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నెల్లూరు : కార్పొరేషన్‌కార్పొరేషన్ కార్యాలయంలో సిఎం సహాయ నిధి చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు మొత్తం 29 మందికి రూ. 22 ,42 ,308 చెక్కులు అందచేశారు. పేదల ప్రాణరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. కమీషనర్ నందన్ ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి ,నగర పార్టీ అధ్యక్షులు ఎం మధు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న దృశ్యం

ఇండియన్ డెంటల్ అసోసియేషన్

అధ్యక్షుడిగా విజయశంకర్

ప్రజాశక్తి-నెల్లూరు :ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ విజయ శంకర్ యాదవ్ నియమితులయ్యారు. నగరంలో బుధవారం జరిగిన జిల్లా దంత వైద్య నిపుణుల సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. డాక్టర్ విజయ శంకర్ యాదవ్ నగరంలోని బ ందావనం లో రాజేశ్వరి సూపర్ స్పెషలిటీ దంత వైద్యశాల ద్వారా గత 22 సంవత్సరాలుగా ప్రజలకు అత్యాధునిక దంత వైద్యసేవలను అందిస్తున్నారు. ఆయనకు దంత వైద్య విధానాలపై 15 సంవత్సరాల పాటు నారాయణ దంత కళాశాలలో ప్రొఫెసర్ గా ఎంతో భాద్యతాయుతంగా సేవలందించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

డాక్టర్ విజయశంకర్

క్షయ వ్యాధి నివారణకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :క్షయ వ్యాధి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు ఎంతో అవసరమని జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి డాక్టరు ఎస్‌కె ఖాదర్‌వల్లి అన్నారు. బుధవారం ఆయన నగరంలో ఉన్నటువంటి రైతు బజార్ రోడ్డు అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, రామాలయం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకుతోట అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది ని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిసర ప్రాంతాలల్లో ఎవరికైతే రెండు వారాల కి ఎడతెరపి లేని దగ్గు ,జ్వరం, ఆకలి లేకపోవడం, ఆకస్మికంగా బరువు తగ్గడం వారిని గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైన సమయంలో దగ్గిన సమయంలో గళ్లలో రక్తపు చారలు కనపడడం, ఛాతి ఎక్సరేలో అబ్నార్మాలిటీ ఉండడం వంటి లక్షణాలతో బాధపడుతున్నారో వారందరూ కూడా కఫం పరీక్షలు చేయించుకోనే విధంగా చైతన్య పరచాలన్నారు. అర్బన్ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది మరియు టిబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

'కిమ్స్'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రాణాపాయ స్థితిలో ఉన్న పురిటి బిడ్డకు, తల్లికి కిమ్స్ వైద్యులు అత్యవసరమై చికిత్సలు ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. బుధవారం కిమ్స్ వైద్యులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 15న అప్పయ్య కండ్రిక, ఆమంచర్ల గ్రామానికి చెందిన 9 నెలల గర్భిణి ప్రసవ సమయానికి 12 గంటల ముందు ఆర్గోనోఫాస్ఫేట్ పురుగుల మందు తాగడంతో వాంతులు, శ్వాసకోశ ఇబ్బందిలతో వైద్య చికిత్సల నిమిత్తం కిమ్స్ వైద్యశాలకు చేరిందన్నారు. అత్యవసర విభాగంలో అల్ట్రా సౌండ్ స్కాన్ చేసి వైద్య నిపుణులు పిండంలో ఎటువంటి అసా ధారణతలు కనిపించకపోవడం, పిండం డాప్లర్ సాధారణంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. డాక్టరు డి.చంద్రశేఖర్ రెడ్డి డాక్టరు టి.జి.లక్ష్మి దుర్గ, డాక్టరు జి.సంఘమిత్రలు పరీక్షలు నిర్వహించి విషప్రభావం గర్భనాళం నుంచి శిశువుకు చేరినట్లు నిర్ధారణ అయిందన్నారు. మంగళవారం అత్యవసరంగా గర్భిణీకి సిజేరియన్ చేసి శిశువును ఎన్ఐసియు విభాగంలో చికిత్సలు అందజేశామన్నారు. ఇటువంటి ఘటన దేశంలో 2వది కాగా, ప్రపంచ వ్యాప్తంగా 4వ కేసుగా నమోదైటన్లు గుర్తించామన్నారు. ఈ చికిత్సలను చేసిన వైద్యశాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టరు ఎస్ .సతీష్‌కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫిసర్ డాక్టరు ఎన్.రోహిణి ప్రియ లక్ష్మి, మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టరు శ్రీధర్‌రెడ్డి అభినందించారు.



శస్త్ర చిచిత్స వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ వైద్యులు

క్షతగాత్రుడు మృతి

70 రోజులు మృత్యువుతో పోరాటం..

ప్రజాశక్తి-కందుకూరు :రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ నల్లూరి నరసింగరావు 70 రోజులు మృత్యువుతో పోరాడి మంగళవారం రాత్రి మరణించారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం నివాసి నల్లూరి నరసింగరావు ఈ ఏడాది అక్టోబర్ 11వ తేదీన దివి వారి పాలెం నుంచి కందుకూరు టౌన్ లోకి టీవీఎస్ 50 మోపెడ్ మీద వస్తుండగా హైవే దగ్గర క్రాస్ చేసే సమయంలో కారు గుద్దింది. నల్లూరి నరసింగరావుకు రోడ్డు మీద పడి తలకు బలమైన గాయమైంది. వెంటనే నెల్లూరు అపోలో ఆస్పత్రిలో జాయిన్ చేయగా అక్కడ తలకు ఆపరేషన్ చేశారు. అక్కడ నుండి మళ్లీ ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్ కు తరలించి ట్రీట్మెంట్ కొనసాగించారు. ఆ వెంటనే సంఘమిత్ర హాస్పిటల్ నుంచి కందుకూరులోని హరిణి ప్రజా వైద్యశాలలో అడ్మిట్ చేశారు. దాదాపు 70 రోజులుగా మత్యువుతో పోరాడిన నరసింగరావు మృతి చెందారు. కందుకూరు ఏరియా అసుపత్రిలో బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు.

నల్లూరి నరసింగరావు(ఫైల్)

గుండెపోటుతో 'దార్ల' మృతి

ఉలవపాడు :ఉలవపాడు అంబేద్కర్ నగర్ కు చెందిన దార్ల మల్లికార్జున(మల్లీ) . బుధవారం గుండెపోటుతో మ తి చెందారు. ఆయన గతంలో టిడిపిలో క్రియాశీలకంగా పనిచేశారు. ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాల అభివ ద్ధి కమిటీ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు. ఆయన మరణం టిడిపికి లోటు అని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

నెల్లూరు నగరంలోని సరస్వతీ నగర్ 11వ డివిజన్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలనుఘనంగా నిర్వహించారు. ముఖ్య అతి థులుగా సి.ఎం.డి.ఆర్ వేణు, సిఇఒ ప్రమీల, జి.ఎం. మహదేవ్, ఈ.డి. బాలు డి.జి.ఎం. శ్రీనివాసులు, అకాడమిక్ డి.జి.ఎం రఫీ గార్లుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ ప్రభాకర్ క్రిస్మస్ విశిష్టతను తెలిపారు. ఏ.జీ.ఎం. సునీల్, హై స్కూల్ ఇన్చార్జి మల్లికార్జున, ప్రైమరీ ఇన్చార్జి పావని, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుప్రజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.బుజ బుజ నెల్లూరులోని శేషు స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి శశికళామేడమ్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్క తిక కార్యక్రమాలు అలరించాయి. కరస్పాండెంట్ శేషు మాట్లాడారు. ఓవెల్ పాఠశాలలో.. నెల్లూరు నగరంలో అన్నమయ్య సర్కిల్‌లోని ఓవెల్ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ సంబరాలు జరిగాయి. అందులో భాగంగా క్రిస్మస్ ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసే విధంగాకార్యక్రమాలు నిర్వహించారు. సిఎండి వేణు, ప్రమీల, బాలు మహదేవ్, రఫీ ప్రిన్సిపల్ మీనాక్షి ,ఇన్చార్జి రాజేశ్వరి, గంగాధర్ పాల్గొన్నారు.

ఓవెల్ స్కూల్లో..

శేషు స్కూల్లో..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పబ్లిక్ స్కూల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఆకట్టుకున్నాయి పాఠశాల హెడ్మాస్టర్ డి. బాలబ్రహ్మం క్రిస్మస్ విశిష్టతను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ పి .వేణుగోపాల్ , అకాడమిక్ డీన్ టి.పద్మావతి పాల్గొన్నారు. కందుకూరు ఓవి రోడ్డులోని గల శివ సాయి స్కూల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు కరస్పాండెంట్ ఓ శివరామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఉపాధ్యాయ బందం ప్రిన్సిపల్ పి శ్రీనివాసులు, కరస్పాండెంట్ ఓ శివరామయ్య పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :మెడికవర్ వైద్యశాలలో మెటాస్టాటిక్ థైమోమాతో బాధపడుతున్న వ్యాధి గ్రస్తుడి కి ఆధునిక వైద్య విధానంతో శ్వాస మార్గ పునరుద్ధరణ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామని ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విభాగం డాక్టరు కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి తెలిపారు. బుధవారం మెడికవర్ వైద్యశాలలో జిల్లాలో తొలిసారి తీవ్రమైన ఎయిర్ వే అడ్డంకితో బాధపడుతున్న మెటాస్టాటిక్ థైమోమా పురుష రోగికి ఈ చికిత్స చేశామన్నారు. అత్యవసర పరిస్థితిలో డా. కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధునిక బ్రాంకోస్కోపిక్ పద్ధతిలో చికిత్స విజయవంతం చేశామన్నారు. రోగి శ్వాస స్థిరపడి పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లుతెలిపారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

యూరియా కోసం సిపిఎం ఆధ్వ ర్యంలో సుమారు 200 మంది రైతు లు ఈ నెల 23న మండలంలోని మండలం తోటపల్లి పం చాయతీ కామాక్షినగర్ లోని వ్యవ సాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రానికి తరలివచ్చారు. అయితే ప్రభు త్వం నుంచి ఆదేశాలు లేవు..యూ రి యా ఇవ్వలేమంటూ మండల వ్య వసాయ శాఖ అధికా రి వివి శిరీష రాణి ఇచ్చిన సమాధానంతో రైతులు విస్తూపోయారు ఎంఎల్ఎ సోమిరెడ్డి ఎవ రికీ యూరియా ఇవ్వొద్దు అని చెప్పారని, అవసరమైనవారు ఆయ వద్దకు వె ళ్ళండి" అంటూ ఎంఇఒ శిరీషా రాణి రైతులకు సూచించారు. దీనిపై "ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలే దు.. యూరియా ఇచ్చేది లేదు" అనే శీర్షికతో బుధ వారం ప్రజాశక్తి దినప త్రికలో వార్త ప్రచురి తమైంది. ఈ వార్తకు స్పందించిన వ్యవసాయ శాఖ అధికారు లు రైతులను వ్యవ సాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రానికి పిలిపించి యూరియా పంపిణీ చేశారు.

గౌరవ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 190/2024

గంగోడి మల్లికార్జున ...వాది

VS

గంగోడి పెంచల నరసింహులు S/o చినమస్తానయ్య, మర్రిపల్లి గ్రామము, పొదలకూరు మండలం,S.PS.R. నెల్లూరు జిల్లా. ...ప్రతివాది

నోటీసు

వాది మీ మీద ప్రో నోటు దావా దాఖలు చేసి వున్నందున, మీరు తేది.7-1-2026 న ఉదయం 10 గం॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్న తెలుపవలసనది లేని యెడల దావా మీ పరోక్షములో తీర్మానం చేయబడునని తెలియ జేయడమైనది.

ఇట్లు

పి.భాస్కర్ రావు, బి.యస్‌సి,బి.ఎల్.,

అడ్వకేట్, గూడూరు

సెల్-9440457111

గౌరవ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 210/2019

వర్లుమూడి సావిత్రి ...వాది

VS

D1:బొల్లినేని వెంకటరత్నం (Died)

D2:బొల్లినేని సునీత W/o లేట్ వెంకటరత్నం నాయుడు

D3: బొల్లినేని లోహిత్ S/o లేట్ వెంకటరత్నం నాయుడు

D4: బొల్లినేని హర్షిని D/o లేట్ వెంకటరత్నం నాయుడు

27-1-541, SVS apartment, Flan no.401, 16th cross road, Balaji nagar, Nellore city, S.P.S.R.Nellore District. ...ప్రతివాదులు

నోటీసు

వాది పై దావా మీపైన దాఖలు చేసియున్నందున మీకు నోటీసుకు గాను తేది.7-1-2026 న వాయిదా వున్నందున మీరు ఉదయం 10.00 గం॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్న తెలుపవలసనది లేని యెడల దావా మీ పరోక్షములో తీర్మానం చేయబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది: 7-1-2026

ఇట్లు

పి.భాస్కర్ రావు, బి.యస్‌సి,బి.ఎల్.,

అడ్వకేట్, గూడూరు

సెల్-9440457111

CHANGE OF SURNAME

I, KOLLURU VIJAYENDRA (Old Name) Son of KALVAKOLLU SESHAIAH, residing at AMUDURU Village, (Via) Theerthampadu, Dakkili Mandal, Tirupati District. A.P. hereby declare that I have changed my Name as

KALVAKOLLU VIJAYENDRA

(New Name)

Henceforth, I will be known as

KALVAKOLLU VIJAYENDRA

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా వాకా ప్రసాద్ తండ్రి క్రిష్ణారెడ్డి అను నేను గతంలో **ఆపిల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల (ఫర్మ్ నెం. 193/2017 ది రిజిస్ట్రార్ ఆఫ్ ఫర్మ్స్ నెల్లూరు.)** పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు-4 నందు పార్టనర్‌గా ఉన్నాను. గత 2 సంవత్సరాలుగా నన్ను మేనేజింగ్ పార్టనర్‌గా ఉన్న వాళ్ళు దంతవైద్యశాలలోకి రానివ్వడం లేదు. మరియు దంతవైద్యశాలకు సంబంధించి ఎటువంటి సమాచారము మరియు లావాదేవీల వివరాలు ఏవి నాకు తెలిపరచలేదు. కావున నేను చాలా ప్రయత్నం చేసి ఇంక ఏమి చేయలేక నా పెట్టుబడి డబ్బులు కూడా వదులుకొని ఆపిల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల నుండి పార్టనర్‌గా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. కావున ఆపిల్ సూపర్‌స్పెషాలిటీ దంతవైద్యశాలకు సంబంధించి గతంలో బ్యాంకులు మరియు ఇతర ఫైనాన్స్ సంస్థలలో జరిగిన మరియు జరగబోవు లావాదేవీకు నాకు ఎటువంటి సంబంధం లేదు.

ఇట్లు

వాకా ప్రసాద్ తండ్రి కృష్ణారెడ్డి

మంజులమ్మ కాలనీ, కొత్తూరు బిట్-1, నెల్లూరు-4

సెల్: **7416641106**

మా కడుపు కొట్టాలని బెదిరిస్తున్నారు..

వృద్ధ దంపతుల ఆవేదన

ప్రజాశక్తి-కావలి:మేము రోడ్డు మార్జిన్ లో బతుకుతెరువు కోసం కూరగాయలు , చికెన్ కొట్టు, బంకు,పెట్టుకొని జీవిస్తుంటే కావలికి చెందిన డాక్టర్ వెంకటరమణ ఆయన భార్య (శ్రీమతి పద్మావతి (శ్రీదేవి రౌడీలచేత మమ్మలను అక్కడ నుంచి ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.అదేమిటంటే నేను తెలుగు దేశం పార్టీ మహిళా నేతని నా కు తెలుపుతున్నారని, మేము దళిత వర్గానికి చెందిన పేదవారిమని కావలి పట్టణ పరిధిలోని ఆదిమూర్తిపురం గ్రామస్తులు చెరుకూరి మరియమ్మ ,నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్ లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత నాలుగేళ్లుగా అదవి రాజుపాలెం గ్రామంలో బి ఎస్ ఎన్ ఎల్ భవనం ముందు వారి అనుమతితో రోడ్డు మార్జిన్ లో బతుకుతెరువు కోసం ఒక బంకు ఏర్పాటు చేసుకొని అక్కడ కూరగాయలు చికెన్ షాప్ ను నిర్వహిస్తూ మేము జీవనం సాగిస్తున్నామన్నారు. ఇటీవల బి ఎస్ ఎన్ ఎల్ భవనం ఉన్న స్థలం పక్కన ఉన్న స్థలాన్ని కావలికి చెందిన డాక్టర్ వెంకటరమణ ఆయన (శ్రీమతి పద్మావతి (శ్రీదేవి కొనుగోలు చేశారని తెలియచేయటంతో వారిని కూడా అనుమతి కోరి షాపు నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఇటీవల కాలంలో మా షాపును బి ఎస్ ఎన్ ఎల్ భవనం ముందు నుంచి తీసివేయాలంటూ వారు తెలియజేశారన్నారు. మాకు తెలిసి బిఎస్ ఎన్ ఎల్ భవనం కట్టి సుమారుగా 50 సంవత్సరాల పైన జరుగుతుందని మేము ఏదో బతుకుతెరువు కోసం వాళ్ళ అనుమతితో దాని ముందు బొంకు పెట్టుకుని జీవిస్తున్నామని తెలియజేశారు. మీ స్థలం అయినప్పుడు ఆ భవనం తొలగించి స్థలం వదుకుంటానే అక్కడ నుంచి మేము వైదొలుగుతామని తెలియజేసినా వారు వినకుండా మిమ్మల్ని బెదిరిస్తూ మా బతుకు పై దెబ్బ కొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలా మమ్మల్ని రౌడీల చేత బెదిరించే విషయంపై ఎస్పీకి సోమవారం అర్జీ రూపంలో అందజేశామని తెలిపారు. దయచేసి మా బతుకుతెరువు తీసి మా కడుపులు కొట్టొద్దని వేడుకున్నారు.

మాట్లాడుతున్న బాధితులు

సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు 18వ అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలంటూ మండల పరిధిలో సిఐటియు నాయకులు గయాజ్, సిపిఎం కార్యదర్శి నిస్సార్ అహ్మద్ తదితరులు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డిసెంబర్ 31 నుంచి 4వ తేదీ వరకు జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని, అదేవిధంగా నాల్గవ తేదీ విశాఖలో జరిగే భారీ ర్యాలీ బహిరంగ సభకు విరివిగా ఎఎస్పేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆశా భావం వ్యక్తం చేశారు.. అంతేకాకుండా సిఐటియు మహాసభకు తోడ్పాటు అందించాలని ఇంటింటా విరాళాలు సైతం సేకరించారు.కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి దిలియాజ్, ఆ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణం కోసం వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల కేంద్రం హెడ్ క్వార్టర్స్ బస్టాండ్ నిర్మాణం, సులబ్ కాంప్లెక్స్ కోసం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో అర్జీని సమర్పించామని, ఆ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా తెలిపారు. ఆయన ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... మండల కేంద్రమైన ఏ.ఎస్.పేటలో ఇప్పటికి బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్జీలో వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిరంజీవి మండల ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్, జనసేన పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:పోలీస్ సర్కిల్ అటవీ రేంజ్ పరిధిలోని ప్రజలకు, నాయకులకు, అధికారులకు పోలీస్ వారి హెచ్చరికగా బండకనపల్లి ఘాట్ రోడ్ గ్రామ శివారు ప్రాంతాలలో ఒంటరిగా సంచారం చేయరాదని హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు సిఐ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాత్రి ఉదయగిరి మండలం, బండగానిపల్లి గ్రామ శివారు రిజర్వు ఫారెస్ట్ ఘాట్ రోడ్డులలో పెద్దపులి, చిరుత పులి కదలికలు గమనించి బాటసారులు గ్రామస్తులు, మీడియా అందించిన సమాచారం మేరకు అది పెద్దపులి గాని చిరుతపులి గాని అయి ఉండొచ్చునని తెలిపారు. కొండ కింద, కొండ పై ఎత్తున ఉన్న గ్రామాలైన బండగానిపల్లి, జి. చెర్లోపల్లి జి. చెరువుపల్లి, వడ్డిపాలెం, సంజీవరాజుపల్లి, అయ్యవారిపల్లి, దేవూరుపల్లి, కొత్తపల్లి, లింగమనేనిపల్లి కృష్ణారెడ్డిపల్లి, అన్నంపల్లి బిజ్జంపల్లి, లింగాలదొన ఉదయగిరి పరిసర ప్రాంతాలు, గ్రామాలు మండలాల ప్రజలకు పోలీస్ వారి ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా తెలుపుతున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలు రాత్రి వేళల్లో పూర్తిగా గ్రామశివారులలో, అప్రోచ్ రోడ్డులలో ఒంటరిగా సంచరించవద్దు. అత్యవసరమైన సందర్భాల్లో గుంపులుగా మాత్రమే తిరగొద్దన్నారు.రాత్రివేళ బండగానిపల్లి నుండి ఉదయగిరి ఘాట్ రోడ్డున ప్రయాణించవద్దు అని హెచ్చరిస్తున్నా మన్నారు.రైతులు, చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, అత్యవసరమైన సందర్భాలలో తప్ప పొలాల వైపు తదుపరి ఆదేశాలు అందే వరకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నామన్నారు.ఏదైనా అత్యవసర సందర్భం లేదా పులి సంచార సమాచారం ఉంటే ఉదయగిరి పోలీసు వారికి లేదా 112 కాల్ చేసి తగిన సమాచారం ఇవ్వగలరని కోరారు

మంచి మార్కులు సాధించాలి

ప్రజాశక్తి-దగదర్తి:పదవ తరగతి చదివే విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తహశీల్దార్ పి.కృష్ణ అన్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కార్యక్రమాన్ని చేపట్టారు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించేందుకు కార్యక్రమం ఉద్దేశం అన్నారు దీనివల్ల పాఠశాలలో చదివే విద్యార్థి విద్యార్థులు మంచి మార్కులు వచ్చేందుకు అవకాశం ఉంటుందని వారన్నారు మండలంలోని మొత్తం ఐదు జిల్లా ఉన్నత పాఠశాలలో ఈ పాఠశాలలకు ఐదు మంది ప్రత్యేక అధికారులుగా నియమిస్తామన్నారు. దగదర్తి హైస్కూల్ కి తహశీల్దార్, దుండిగం హైస్కూల్‌కి ఎంఇఒ 1 ఎం భాస్కర్ కట్టుబడిపాలెం హైస్కూల్ కు విజయరత్నం ఊచగుంటపాలెం హైస్కూల్ కు ఆర్డబ్ల్యూఎస్ రవీంద్ర శ్రీరాంపురం హైస్కూల్ కు ఎంపీడీఓ వెంకటేశ్వర్లను నియమించడం జరిగిందని తెలిపారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

వినియోగదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-కావలి.:సమాజంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహనపెంచుకుని రక్షణ పొందాలని లోకసత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి కోరారు. 24డిసెంబర్‌న వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మాలకొండా రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం చట్టాలు వచ్చి, మూడు దశాబ్దాలు దాటినా, అధికారుల అలసత్వం వలన ఇప్పటికీ వారు మోసపోతున్నారని ఆవేదన చెందారు.నేడు ఎక్కడ చూసిన తుకాలలో తేడాలు, కల్తీల జోరు, ధరలలో వ్యత్యాసం వలన వినియోగదారులు నిలువునామోసపోతున్నారని తెలిపారు.ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, వినియోదరునికి నాణ్యమైన వస్తువులు అందుతాయని,అధికారులలో అవినీతి తగ్గుతుందని తెలిపారు.

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండలంలోని జమ్మవరం గ్రామానికి చెందిన నారే పరంధామయ్య ఏఎస్ పేట శాఖా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ, 2025 డిఎస్ సిలో తెలుగు పండిట్ గా ఉద్యోగం సాధించి, ప్రస్తుతం సీతారాంపురం మండలంలోని ఏపీ మోడల్ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. డిఎస్‌సి ద్వారా ఉద్యోగాన్ని సాధించుటలో ఏఎస్ పేట శాఖా గ్రంథాలయంలోని మెటీరి యల్ తనకు ఎంతో ఉపయోగపడిందని, విద్యార్థి దశ నుండి గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకున్నానని, తెలుపుతూ తన ఉన్నతికి తోడ్పడిన గ్రంథాలయానికి, గుర్తుగా ఐదు ఫైబర్ కుర్చీలను బహూకరించారు. కుర్చీలను బహూకరించిన పరంధామయ్యను లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు, గ్రంథాలయ పాఠకులు వారికి అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-నెల్లూరు:“నిన్ను నువ్వు నమ్ము.. లోకం నిన్ను అనుస రిస్తుంది” అనే నినాదంతో, విద్యార్థుల ఆత్మహత్యల నివారణ, డ్రగ్స్ రహిత సమా జం లక్ష్యంగా బుధవారం నెల్లూరునగరం లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ‘ది పేరెంట్స్ అసోసి యేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్’ ‘ప్రజారోగ్య వేదిక’ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థు లకు మానసిక ఒత్తిడిని అధిగ మించడం, దుర అలవాట్లకు దూరంగా ఉండటంపై దిశానిర్దేశం చేశారు.ముఖ్య అతిథుల సందేశాలు:డాక్టర్ ఎస్.కె. ఖాదర్ బాషా (ప్రభుత్వ మెడికల్ కళాశాల (ప్రొఫెసర్): ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మా ట్లాడుతూ.. గంజాయి వంటి మత్తు పదా ర్థాలు ఆరోగ్యాన్ని క్షీణింప జేయడమే కాకుండా ఉజ్వల భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. స్నేహితుల ప్రేరణతో తప్పుడు మార్గంలో వెళ్లే అవకాశం ఉందని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచి ం చారు. “యుగంధర్” సినిమాలోని పాటను ఉదహరిస్తూ, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను మెడికల్ టర్మనాలజీలో విద్యార్థులకు వివరించారు. డాక్టర్ ఎం.వి. రమణయ్య (ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు): విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి నుండి మనోధైర్యం నింపేందుకు,డ్రగ్స్ బారిన పడకుండా రక్షించేందుకు ప్రజారోగ్య వేదిక. ప్రతి పాఠశాల కళాశాలలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గాదంశెట్టి శేఖర్ బాబు (‘వాలంటీర్’ సేవా సంస్థ): విద్యార్థి దశలో స్నేహాల పట్ల జాగ్రత్త వహించాలని, చెడు స్నేహాలను విడనాడి చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రావూరి రమేష్ బాబు (ప్రయోక్త మాసపత్రిక సంపాదకులు): మానసిక ఒత్తిడిని అధిగమించడానికి పోషకాహారం, ఆకుకూరలు తీసుకోవాలని, వ్యాయామం, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.శివ (ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్): తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, బంగారు భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు.విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని, ఒత్తిడికిలోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని “మీకు మేమున్నామంటూ” వక్తలు పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌బాషా

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-మర్రిపాడు:కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో,ఆత్మ నిధులతో రైతుల ఉత్పత్తి దారుల సంఘాల ముఖ్య నిర్వాహకులు, డైరెక్టర్ల ఒక రోజు శిక్షణ తరగతులు విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ లోకేష్ బాబు ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద, డిప్యూటీ డైరెక్టర్ మురళి పా ల్గొని మాట్లాడారు. రైతుల ఉత్పత్తి దారుల సంఘాలు రైతుల ఆర్థిక బలోపేతానికి కీలక వేదికలని, సమిష్టిగా వ్యాపారం, మార్కెటింగ్, విలువ ఆధారం వంటి అంశాల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శక నిర్వహణ, సమిష్టి నిర్ణయాలు అనుసరించడం ద్వారా ఎఫ్‌పిఒ లు మరింత విజయవంతం కావచ్చన్నారు.కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ లలిత శివజ్యోతి, కృషి విజ్ఞాన కేంద్ర రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలను గురించి క్లుప్తంగా వివరిం చారు. శిక్షణలో భాగంగా డాక్టర్ ఎస్ లోకేష్ బాబు ఎఫ్ పి ఓ ల నిర్వహణ పద్ధతులు, మార్కెటింగ్ వ్యూహాలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారం, ప్రభుత్వ పథకాల వినియోగం, ఆర్థిక వనరుల సమీకరణ, క్రెడిట్ సౌకర్యాలు, నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాలపై నిపుణులు విస్తృతమైన చర్చలు జరిపారు. ఖర్చు-లాభాల విశ్లేషణ మార్కెటింగ్ ప్లాన్ తయారీ వంటి విషయాలలో శిక్షణార్థులను ప్రాయో గిక పద్ధతిలో నడిపించారు.భవిష్యత్తులో కూడా రైతుల ప్రయోజనార్థం ఇలాంటి శిక్షణా కార్యక్ర మాలను నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ నాయక్ ,సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద,

సొంత నిధులతో అవార్డులు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి:సొంత నిధులతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు అవార్డులు, రివార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జం పల్లి పాఠశాలను తనిఖీ చేసి ఉదయం 7:30 కు పాఠశాలకు చేరుకొని 8 గంటల నుండి 8.45 వరకు పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికలో భాగంగా జరిగే స్టడీ అవర్స్ ను పరిశీలించారు. రైసింగ్ స్టార్స్ గా ఉండే విద్యార్థులు షైనింగ్ స్టార్ స్థాయికి చేరుకోవడానికి రైసింగ్ స్టార్స్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారు ఏ సబ్జెక్టులో అయితే తక్కువ స్థాయిలో ఉన్నారు వారికి ప్రత్యేక రెమిడీయల్ టీచింగ్ ఇవ్వాలని ఉపాధా ్యయులకు ప్రధానోపా ధ్యాయు లకు తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధింపచేసిన ఉపాధ్యాయులకు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన సొంత నిధులతో అవార్డులు ఇస్తానని ప్రధానోపా ధ్యాయులు జె మాధవరావుకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన రీడింగ్ చైర్స్ పాడ్స్ ఏర్పాటుచేసిన ప్రధానోపాధ్యాయులు జె మాధవరావును మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు.

అవార్డులు అందజేస్తున్న దృశ్యం

టిడిపి అధికార ప్రతినిధిగా చెంచు కిషోర్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:నెల్లూరు పార్లమెంట్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూర్చేలా చెంచు కిషోర్‌ను అధికార ప్రతినిధిగా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ పట్ల అంకితభావం, పోరాటాల నేపథ్యం, క్షేత్రస్థాయి అనుభవం కలిగిన నేతగా చెంచు కిషోర్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ తన వ్యూహాన్ని మరింత పదునెక్కించినట్టుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ నియామకానికి సహకరించిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్రతో పాటు పార్టీ పెద్దలందరికీ చెంచు కిషోర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలకు ఎదురుగా నిలబడి నిరంతర పోరాటాలు చేసిన నేతలలో చెంచు కిషోర్ ఒకరని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేసిన కాలంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గం, ఇందుకూరుపేట మండలంలో పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషి ఫలితాలను ఎన్నికల ఫలితాలు ప్రతిబింబించాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో జెడ్‌పిటిసి ఎన్నికల్లో ఆయన సతీమణి పొన్నబోయిన లక్ష్మీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడం, పునూరు గ్రామ సర్పంచ్‌గా చెంచు కిషోర్ మూడుసార్లు ఎన్నిక కావడం ఆయన రాజకీయ అనుభవానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రతిపక్షాల నుంచి వచ్చే విమర్శలకు ధీటుగా సమాధానం ఇవ్వగలిగే నేత అవసరం ఉందని, ఆ అవసరాన్ని చెంచు కిషోర్ పూర్తిగా నెరవేర్చగలరన్న విశ్వాసంతోనే పార్టీ ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వంపై జరిగే అనవసర విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెంచు కిషోర్ స్పష్టం చేశారు.

మాకు న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:తమ మామిడి తోటలో కాయలను దొంగలిస్తున్న దుండగుల పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, బాధితుడు గారపాటి సదాశివరావు కోరారు. ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జలదంకి మండలం, గట్టుపల్లి గ్రామంలో తమ పూర్వికుల నుంచి, తమకు భూమి వారసత్వంగా సంక్రమించిందని తెలిపారు. ఆ భూమిలో తాము మామిడి తోట ఉందని తెలిపారు. తాము ప్రస్తుతం ఏలూరు జిల్లా, లింగపాలెం మండలం, ధర్మజీగూడెం గ్రామంలో నివాసం ఉంటున్నామని తెలిపారు. గట్టుపల్లి గ్రామంలోని తమ మామిడి తోటను పర్యవేక్షించేందుకు, కాపలాదారుడుని ఏర్పాటు చేశామని తెలిపారు. దొంగిలించిన మామిడి కాయల ధర సుమారు రూ.1 కోటి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. మామిడి కాయలు దొంగలించే దుండగుల ముఠా, తనపై దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. జరిగిన సంఘటన పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి, చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు సన్మానం.

ప్రజాశక్తి-ముత్తుకూరు:అదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ పొంది ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన ఐదు మంది విద్యార్థులు టీ చంద్రసేన, శ్రీకళ ,ఐ సంధ్య, జీవన్ ప్రదీప్, తరుణ్ లను అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ సన్మానించారు. బుధవారం జరిగిన అభినందన సభలో వీరిని ప్రశంసించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- నెల్లూరు సంక్షేమం:వసతి గృహాల్లో ఉన్నటువంటి పేద విద్యార్థులకు శీతాకాలం దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు పంపిణీ చేశామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారిని పి.వెంకటలక్ష్మమ్మ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కలెక్టర్, మేజిస్ట్రేట్ వారి చొరవతో చేశామన్నారు. ఇంతవరకు ఎప్పుడు ఇవ్వని విధంగా, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి:ప్రీ క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం స్థానిక కో-ఆపరేటివ్ కాలనీ కాలనీలో జర్నలిస్టు గర్రె వెంకటేశ్వర్లు, కుచల కుమారి దంపతులు కావలి మున్సిపాలిటీలు పనిచేస్తున్న 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. స్త్రీలకు చీరలు, పురుషలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ ఎం కోటేశ్వరరావు, శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ బీబావలి, పోతుగంటి శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ బషీర్, గర్రె వెంకటేశ్వర్లుపాల్గొని పంపిణీ చేశారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ప్రేమ, కరుణ, త్యాగం, దాతృత్వం వంటి వాటి ద్వారా శాంతియుత మార్గాన్ని ప్రభువు ఏసుక్రీస్తు మానవాళికి అందించారని, ఆయన జీవితం మానవాళికిగొప్ప సందేశాన్ని ఇస్తుందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ప్రజలకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని లక్ష్మణరావుపల్లి అంగన్‌వాడీ 1 సెంటర్లో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సునీ లత ఆధ్వర్యంలో , సూపర్వైజర్ ఆదేశాల మేరకు కార్యకర్త షేక్ . షకీలా ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సిడిపిఓ క్రిస్మస్ పండుగ గురించి పిల్లలకు తెలియజేశారు.

గోడౌన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-వింజమూరు:స్థానిక పౌరసరఫరాల గోడౌను కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ తనిఖీ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో విచారణ నిమిత్తం వచ్చిన ఆయన వింజమూరు సివిల్ సప్లయ్ గోడౌన్ తనిఖీ నిర్వహించారు. స్టాక్ పాయింట్ లోని రిజిస్టర్ లెక్క ప్రకారం సరుకు ఉన్నది లేనిది తనిఖీ నిర్వహిం చారు.ఎప్పుడెప్పుడు రేషన్ పంపిణీ జరుగు తున్నది అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ హమీద్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-సంగం:రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈసంఘటన మండలంలోని కొరిమెర్ల సమీపంలో బుధవారం చోటుచేసుకుంది.పోలీసుల సమా చారం మేరకు.. కలిగిరి వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న ఓ కారు వేగంగా వెళుతుంది. కొరిమెర్ల వద్ద రోడ్డుపైకి ఒక్కసారిగా గేదె అడ్డువచ్చింది. ఆ గేదెను ఢీకొట్టకుండా ఉండేందుకు కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేసి పక్కకు మళ్లించాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ట్రక్ ఆటోను కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయా లయ్యాయి... కారు ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, క్షతగాత్రులను 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం సంగం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీస్‌లు వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

100 డేస్ యాక్షన్ ప్లాన్

ప్రజాశక్తి-కావలి:పదవ తరగతి విద్యార్థులకు నెల్లూరు జిల్లా విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100- డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా బుధ వారం కావలి రూరల్ మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు ప్రతిరోజూ ఎస్ఎస్‌సి 100- డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా గైర్హాజరైన ఆనెమడుగు, మొండి దిన్నెపాలెం గ్రామాల విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి, వారు పాఠశాలకు రప్పిస్తున్నారు.ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి :క్రిస్మస్ పండుగ సందర్భంగా రావినూతల ముకుందరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రావినూతల కరుణాకర్ క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించారు. చివరి రోజు ఫైనల్ లో బీసీ కాలనీ, అరుంధతీయ పాలెం మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్లో బీసీ కాలనీ యూత్ విజేతలుగా నిలిచి కెప్టెన్ నల్లిపోగుచిన్న బాట్ ని ప్రథమ బహుమతి గా అందుకున్నారు. రన్నరప్ గా అరుంధతీయపాలెం యూత్ వారు కైవసం చేసుకున్నారు. విజేతలకు వారు బహుమతులు అందజేసి అభినందించారు.

నేత్ర దానం

ప్రజాశక్తి-కావలి.:కావలి రైతుబజార్ వ్యాపారి పిట్టు అంకమ్మ (75) బుధ వారం తెల్లవారుజామున మెదడు సంబంధిత వ్యాధి తో ముసునూరులోని స్వగృహంలోమృతిచెందారు.. ఆమె అల్లుడు, పొన్నగంటి మురళీకృష్ణ టీం సేవియర్స్, రెడ్ క్రాస్‌కు సమాచారం ఇచ్చి, నేత్రదానం చేయించారు. నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ ఆమెనేత్రాలనుసేకరించారు.

స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-వింజమూరు:మండల పరిధిలోని చర్చిలన్నింటికీ కాకర్ల ట్రస్టు ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ లకు క్రిస్మస్ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశామని మండల కన్వీనర్ నర్సారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే క్రిస్టియన్ సోదరు లందరికీ క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు.

Before the Deputy Registrar of Chits, Vellore District Chit Fund Cases Court, District Registrar Office, Vellore - 632001
ARC No.32 / 2025

M/s. Margadarsi Chits Private Limited, 29/B, 2nd Floor, Jambu Bala Complex, Arcot Road, Vellore-632004. - Petitioner / Disputant
Vs
1. Mrs. V.Dhanamma and others - Respondents / Opponents

Notice

To,
D1. Mrs. V.Dhanamma,
D/o Mr. B.Venkateswarlu,
Add1: D.No. 25-2-891, II nd Floor, 4th Street, Savithri Nagar, A.K. Nagar (P), Vedayapalem, Nellore-524004. Andhra Pradesh State.
D5. Mr. V.Vijay Kumar,
S/o Mr. V.Krishnaiah,
Add 1: D.No.25-2-891, IInd Floor, 4th Street, Savithri Nagar, A.K. Nagar (P), Vedayapalem, Nellore-524004. Andhra Pradesh State.

The Petitioner has filed the above suit to recover a sum of **Rs.5,37,030/-** With interest towards the arrears of Chit subscription. The above said petition was posted to **06/01/2026 at 11 A.M.** for enquiry. If you got any object you may appear before this Honourable Forum either in person or through an advocate and file your objections. If you fail to do, so the matter will be decided exparte.

M.BALASUBRAMANIAM
Advocate for petitioner, Vellore.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR
H.M.O.P.No. 6 / 2025

Maddina Srividya - Petitioner
Vs
Battala Murali Krishna - Respondent

Notice to Respondent

Battala Murali Krishna,
S/o **Penchalaiah,**
Residing at Vavileru Village, Chejerla Mandal, SPSR Nellore District.

పై నెంబరున కేసులో పిటిషనరు మీమీద పై కోర్టులో విడాకులు కోరుచూ H.M.O.P.No. 6 / 2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే31-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టు లో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ముత్తుకూరు:ఏపీ జెన్కో ప్రాజెక్ట్ మెయిన్ గేట్ వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు 18వ అఖిలభారత మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ నను జిల్లా సిఐటియు కార్యదర్శి గడ్డం అంకయ్య ఆవిష్క రించారు. విశాఖపట్నం కేంద్రంగా ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పెద్ద ఎత్తున రావాలని జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడ భాస్కర్, ఏపీ జెన్కో నాయకులు చీకిరి ఆదిశేషయ్య, కల్లూరి నాగరాజు, బద్వేల్ వెంకటేశ్వర్లు, వాకాటి శేఖర్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, సిహెచ్ సునీల్, పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్నదృశ్యం

In the Court of the Principal Senior Civil Judge : Nellore.
D.R.P.No. 135 / 2025
O.S.No. 157 / 1984

Swayampakulavari Choultry,
Ranganayakulapet, Nellore, rep.by its Trustees
Swayampakula Pattabhiramamurthy (died)
Swayampakula Subbaramaiah
Swayampakula Ramachandramurthy
Swayampakula Subba Rao
- Petitioners / Plaintiffs
Vs
1. G.Venkaiah and 5 others - Respondents / Defendants

Notice

To
R1. G.Venkaiah, S/o not known,
R2. G. Sundaramma, fathers name not known,
R1 & R2 are residing at 10/265, Anicut Road, Ranganayakulapet, Nellore-524001.
R3. N. Narayanamurthy, father's name not known,
R4. C.Kasaiah, father's name not known,
R5. Gandikota Nageswari, father's name not known,
R6. Nagothi Vijayalakshmi, father's name not known,
R3, R4, R5 & R6 are residing at Anicut Road, Ranganayakulapet, Nellore-524001.

పై నెంబరున పిటిషనర్లు / వాదులు ఓ.ఎస్.నెం.157/ 1984 అను దావాలో దాఖలు చేసుకొన్న డాక్యుమెంట్లును తీసుకొనుటకు గాను పై తెలిపిన కోర్టులో డాక్యుమెంటు రిటర్న్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.శ్రీలక్ష్మి, బి.ఏ.ఎల్., బి.ఎల్.,
పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 442 / 2025

1. Chelamcharla Indiramma @ Chalamcharla Indiramma and another - Claimants
Vs
1. South India Auto Logistics, Rep.by its **Manager,** and 2 others - Respondents

Notice

To,
R1. South India Auto Logistics, Rep.by its **Manager,** Owner of Lorry bearing No.KA-01-AG-4157, Flat No. C1306, Mantri Tranquil, Survey No. 7/9/13, Gubbala Village, Off KP Road, Bangalore, Karnataka State-560061.
R3. Gavadenavar Yallappa, S/o **Pandappa,** Driver of Lorry bearing No.KA-01-AG-4157, Residing at Hosaura Bidi , Jinnu Post Dharwad District, Karnataka State- 581212.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే29-12-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 433 / 2025

Kurugonda Sreenivasulu Naidu - Claimant
Vs
1. Kapoor Diesels Garage Pvt. Ltd., Rep. by its Branch Manager and 2 others - Respondents

Notice

To,
R1. Kapoor Diesels Garage Pvt. Ltd., Rep. by its **Branch Manager,** owner of the **Container Lorry bearing Reg.No. NL-01-Q-2316,** situated at 29/5, Nangli Poona, G.T. Karnal Road, New Delhi-110036.
R3. Raj Kumar, S/o **Jagarnath,** driver of the **Container Lorry bearing Reg.No. NL-01-Q-2316,** residing at 73, Dharamsari, Premapur, Jaunpur District, Uttar Pradesh - 222001.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-01-2026ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 434 / 2025

Gosala Seenaiah - Claimant
Vs
1. Kapoor Diesels Garage Pvt. Ltd., Rep. by its Branch Manager and 2 others - Respondents

Notice

To,
R1. Kapoor Diesels Garage Pvt. Ltd., Rep. by its **Branch Manager,** owner of the **Container Lorry bearing Reg.No. NL-01-Q-2316,** situated at 29/5, Nangli Poona, G.T. Karnal Road, New Delhi-110036.
R3. Raj Kumar, S/o **Jagarnath,** driver of the **Container Lorry bearing Reg.No. NL-01-Q-2316,** residing at 73, Dharamsari, Premapur, Jaunpur District, Uttar Pradesh - 222001.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-01-2026ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.